# అందుకే నీవు యోగివి కా!

## (దివ్య దర్శిని)



వి.వి. రమణ

# అందుకే
# నీవు యోగివి కా!

**V.V.Ramana**

# Akshara Publications
**VIJAYAWADA**

**Published by** :

**V. Krishna, V. Avinash.**
**Akshara Publications,**
Plot -23, K.P. Colony,
VIJAYAWADA.
Cell No: 9963 258 796

**Title**

**Anduke Neevu Yogivi Kaa**

First Edition : November - 2011

**Cover design concept** : **V.V. Ramana**

**Special Price : Rs. 120/-**

All rights reserved. No part of this book may be translated or reproduced in any form, or by any means without the permission of the Publishers

**DTP Layout :**

**Sri Lakshmi Graphics**
#31-20-10/A, D.B.R.K. Street,
Machavaram Down,
VIJAYAWADA - 4.
Cell : 9393 92 1608, 9652 606 444

**For copies contact :** 9963 258 796, 9985 763 446

**copies available at : Vishalaandhra Book House** all branches at Hyderabad - Abids & Sultan Bazar, Vijayawada , Vizag, Guntur, Anantapur, Hanumakonda, Tirupathi, Kakinada, Karimnagar, Ongole, Srikakulam.

**Printed at :**

**Nagendra Enterprises**
Suryaraopet, VIJAYAWADA-2.
Ph : 0866-2432077

## మా ప్రచురణలు

1. మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)
2. థాట్ పవర్ (సేత్ విజ్ఞానం)
3. దివ్య సంపద [మీ సంపద మీ చేతుల్లో] (రామ్తా విజ్ఞానం)
4. నాలుగు గొప్ప సత్యాలు (న్యూ ఏజ్ ఫిలాసఫి)
5. జీవితం ఒక వరం (సేత్ విజ్ఞానం)
6. దివ్యసందేశం (థాట్‌పవర్ -2) (సేత్ విజ్ఞానం)
7. జీవిత వికాసం (సేత్ విజ్ఞానం)
8. మహా సంకల్ప శక్తి (రామ్తా విజ్ఞానం)
9. 2012 తర్వాత... (దివ్యయుగం)
10. అందుకే నీవు యోగివి కా!
11. అపరిమితమైన జీవితం (రామ్తా విజ్ఞానం)
12. మహాజీవిత శాస్త్రం (సేత్ విజ్ఞానం)

## ప్రచురించవలసినవి

1. మీ ఆత్మశక్తి అనంతం (సేత్ విజ్ఞానం)
2. మైండ్ పవర్ -2 (సేత్ విజ్ఞానం)
3. జయహో ఆనందం, జయహో జీవితం (రామ్తా విజ్ఞానం)
4. దివ్యాత్మలు మీరు (రామ్తా విజ్ఞానం)
5. జీవిత ధర్మ సూక్ష్మాలు (సేత్ విజ్ఞానం)
6. అవతార్ (మహా సందేశం)
7. ధ్యానం ఎందుకు?

# విషయ సూచిక


1. అందుకే నీవు యోగివి కా! ........................................ 5

2. అందుకే నీవు యోగివి కా! (2) ........................................ 42

3. అంతర్గత గైడెన్స్ ........................................ 56

4. యోగ సాధన మిమ్ములను ........................................ 66

5. ఆత్మ జ్ఞానం యొక్క ఆవశ్యకత ........................................ 93

6. స్వాధ్యాయం ........................................ 137

# 1
# అందుకే నీవు యోగివి కా

**శ్లో॥** తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః

కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున

**తాత్పర్యము** : ఓ అర్జునా! యోగియగు వాడు తపస్సులు చేయువారి కంటెను, శాస్త్రజ్ఞానము గల వారి కంటెను, కర్మలు చేయువారి కంటెను కూడ శ్రేష్టుడని తలంపబడుచున్నాడు. అందువలన నీవు యోగివి కమ్ము.

**(భగవద్గీత : 6-46)**

ధ్యాన యోగి యొక్క ఆధిక్యత ఈ శ్లోకమందు ఇవ్వబడినది. అంతర్ ప్రయాణం ద్వారా అంతరంగ ప్రపంచంను దర్శించడమే మహాశ్రేష్టం! ఇది ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యం!

అంతరంగ ప్రపంచమే ఆత్మ!

ఆత్మ అన్నదే సర్వశక్తి మయం!

ఆత్మ అన్నదే బ్రహ్మపదార్థం!

ఆత్మ అన్నదే మహ మూల చైతన్యం!

సర్వశక్తి సామర్థ్యాలూ, సర్వ దక్షతలూ అంతరంగ ప్రపంచంనందే ఇమిడి వున్నవి.

శరీరం నుండి ఆత్మ పుట్టదు. ఆత్మ నుండి శరీరం పుడుతుంది!

మహామూల చైతన్యం (All That Is - God) నుండి వెలువడిన ఒకానొక శకలం (entity) ఈ ఆత్మ!

ఈ ఆత్మయే ఈ దేహాన్ని ధరించి వుంది!

* * *

## Practice makes man perfect!

సాధనమున సమకూరు పనులు ధరలోన
మానవుడికి అసాధ్యమన్నది ఏదీ లేదు.
మానవుడు పర్వతాలను అధిరోహించగలడు.
మానవుడు సముద్రాలను లంఘించగలడు.
మానవుడు జాబిల్లి మీద కాలు పెట్టగలడు.

మానవుడు ధ్యానం చేయగలడు.
మానవుడు తపస్సు చేయగలడు.
మానవుడు త్రినేత్రుడు కాగలడు.

మానవుడు తన ఆత్మ మూలాలను తెలుసుకోగలడు.
మానవుడు సకల సృష్టి రహస్యాలను దర్శించగలడు.

బీజంలో మహా వృక్షం దాగి వున్నట్లు
మానవుడిలో మహాశక్తి దాగి వుంది.
ఆ మహాశక్తిని వెలికి తీసుకువచ్చే మార్గమే...
నిరంతర సాధన, అకుంఠిత దీక్ష!

మాములు జంతువుల్లాగా బ్రతికితే...
మానవ జీవితానికి నిజమైన అర్థం లేదు!
ఆత్మ మహాశక్తిని వెలికి తియ్యడమే మానవ జీవిత లక్ష్యం
బొట్టూ, బొట్టూ కలిస్తే... మహాసముద్రం అవుతుంది.

**ప్రతిరోజూ విధిగా ధ్యానసాధన చేయాలి మనిషి!**
**ధ్యాన సాధనతో సమకూరు సకల పనులు ధరలోన!**
**ధ్యానం చేయగ చేయగ ఆత్మశక్తి అతిశయిల్లు!**

**Practice of Meditation makes man perfect!**

"ఆధ్యాత్మికత అన్నది అత్యంత భోగకరమైన విషయం". రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, జీసస్ దేవుళ్ళు కారు. వారు పురుషోత్తములు!

ధ్యానమే భోగం!

ధ్యానమే వైభోగం!

సత్యమే దైవం!

ఆధ్యాత్మికత పేరే ఆనందం! ఆనందం పేరే ఆధ్యాత్మికత!

ఆధ్యాత్మికత అన్నది లేకపోతే ఆనందం అన్నది లేనే లేదు!

ధ్యానం వల్లనే జ్ఞానం! జ్ఞానం వల్లనే ఆధ్యాత్మికత!

ప్రతి మనిషీ విధిగా ధ్యానం చేయవలసిందే!

పరమ శివుడైనా ధ్యానం చేయవలసిందే!

**బ్రహ్మర్షి సుభాష్ పత్రి**

*పిరమిడ్ ధ్యానకేంద్రాల వ్యవస్థాపకులు.*

- The Art of life begins with Meditation. Meditation means silence of the mind, silence of the heart, reaching to the very center of your being. ***- OSHO Rajaneesh***

జీవితంలో సకల కళాపారంగతుడు కావడానికి ధ్యానమే ఏకైక మార్గం! మనస్సును మరి హృదయాన్ని శూన్యస్థితిలో ఉండేటట్లు చేసి మీ యొక్క మూలస్థితిలోనికి ప్రవేశింపచేసేదే ధ్యానం!

ఈ ప్రాపంచిక జీవితం మహాసముద్రంలోని ఒకానొక చిన్ని అల! మరి మనిషి అంతరంగ ప్రపంచంలోని (inner world) ఆత్మశక్తి ఒక మహాసముద్రం వంటిది! ఆ మహాసముద్రంలోకి ప్రయాణించడానికి గల ఏకైక మార్గం ధ్యానం!

ధ్యానం ద్వారా మాత్రమే ఆత్మశక్తి యొక్క అనంతమైన శక్తిసామర్థ్యాలు విశదమవుతాయి.

ఈ విశ్వంలో సమస్తమూ ప్రేమమయమే; దైవ మయమే; చైతన్యశక్తి మయమే; బ్రహ్మమయమే. ఆ బ్రహ్మపదార్థాన్ని దర్శించేందుకు గల ఏకైక మార్గం ధ్యానం!

మీలోని దివ్య తేజస్సును మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) పసిగట్టజాలదు.

You are a marvelous being of love, light, immortal and eternal. You are greater than your fears, anxieties, bitterness, and worries - You are even greater than your own suffering.

You are greater than your body and your mind. A magnificient universe awaits you. ***- Brain weiss***

మీరు మహిమాన్వితమైన, ఆశ్చర్యకరమైన ప్రేమ స్వరూపం! కాంతి స్వరూపం! శాశ్వతమైన సచ్చిదానంద స్వరూపం! భయాలు, ఆతృతలు, ఆందోళనలు, దుఃఖాలు, బాధలు మరి దుర్భర పరిస్థితులకు అతీతమైన శక్తి సంపన్నులు మీరు; (వాటిని మీ అహంకారం + ఇంటెలిజెన్స్ పరిధిలోగల ఆలోచనలతో సృష్టించుకుంటున్నారు – వాటిని సృష్టించుకుంటున్నది మీరే. మీ యొక్క సృష్టి కంటే మీరు ఎంతో ఉన్నతమైన వారు.)

మీరు, (మీ యొక్క) దేహం, మనస్సు మరి ఇంటెలిజెన్స్ కంటే కూడ ఎంతో ఉన్నతమైన వారు.

మహిమాన్వితమైన ఈ విశ్వం మీ చైతన్య పరిణామం కోసం ఎదురు చూస్తున్నది.

***(బ్రయన్ వీస్)***

ధ్యానం మీలోని దివ్యత్వాన్ని (divinity) తెలుసుకునేటట్లు చేస్తుంది. రక్త మాంసములతో కూడిన ఈ దేహం ఆత్మ యొక్క వాహనం (vehicle) మాత్రమే. ఈ ఆత్మ యొక్క దివ్యత్వాన్ని తర్కం, విశ్లేషణ, వాద సంవాదాలు మరియు బాహ్య పరిశోధనల ద్వారా ఎప్పటికీ తెలుసుకోలేరు.

ధ్యానం, అంతర్ ప్రయాణం (inner journey) ద్వారా తప్ప మీరే విధంగానూ మీ అంతరంగ ప్రపంచంలోని దివ్యత్వాన్ని కనుగొనలేరు.

ధ్యానం మరి యోగం ఈ రెండూ ఒకటే. యోగం అంటే మీతో మీరు కలయికను కలిగి వుండటం; మీ అంతర్ ప్రపంచంతో (దివ్యత్వంతో) కలిసి వుండటం.

యోగం అంటే చిత్తం (మనస్సు)ను అదుపులో వుంచడం. మీ అంతరంగంలోని బ్రహ్మపదార్థంతో కలయికనే యోగం అంటారు.

★ ధ్యానం అంటే మీ అంతరంగ ప్రపంచంలోనికి ప్రయాణించడం!
★ ధ్యానం అంటే మీతో మీరు ఉండడం! మీలోని దైవపదార్థంతో కలిసి వుండడం!
★ ధ్యానం అంటే మీ యొక్క సహజస్థితిలో మీరు ఉండడం!
★ ధ్యానం అంటే మీ అంతరంగ ప్రపంచంలోని అపరిమిత ఇంటెలిజెన్స్‌ను (unlimited intelligence) మీ ఎరుకలోకి, మీ దైనందిక జీవితంలోకి తీసుకురావడం!

అంటే ధ్యానం ద్వారా మనోశక్తి (mind power) రోజు రోజుకూ సమృద్ధమవుతుంటుంది.

మైండ్ పవర్ విస్తరించే కొలది మీ యొక్క ఇంటెలిజెన్స్ విస్తరిస్తుంటుంది; అపుడు జీవిత శాస్త్రం అవగతమవుతుంది. ధర్మ సూక్ష్మాలు తెలుస్తాయి. విశ్వరహస్యాలు తెలుస్తాయి.

అందుకే శ్రీ కృష్ణులవారు "నీవు యోగివి కా!" అంటున్నారు

అర్జునుడు త్రీ డైమన్షనల్ (three dimensional) పరిధిలో గల ఇంటెలిజెన్స్‌తో ఆలోచించాడు. అందుకే ధైర్యమును కోల్పోయాడు. పిరికితనం ఆవహించింది. బంధువులతో, రక్త సంబంధీకులతో యుద్ధం చేయనన్నాడు.

అర్జునుడికి ధర్మసూక్ష్మాలు తెలియవు; విశ్వ రహస్యాలు తెలియవు. తెలిసుంటే ఆ మాటలు అనేవాడు కాదు.

* * *

**శ్లో॥ ఏత సర్వేషు భూతేషు గూఢోత్మాన ప్రకాశతే**

**దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మ దర్శిభిః**

**కఠోపనిషత్ (3-12)**

అన్ని జీవులలోనూ గుప్తమైవున్న ఈ ఆత్మ అందరికీ ప్రకటితం కాదు; సూక్ష్మదర్శులైన ఋషులు మాత్రమే తీక్షణమైన, ఏకాగ్రమైన తమ బుద్ధిద్వారా ఈ ఆత్మను సాక్షాత్కరించుకోగలరు.

మహా మూలచైతన్యం (All That Is) నుండి వెలువడిన ఒకానొక శకలం (entity) ఈ ఆత్మగా పిలువబడుతుంది. చైతన్య పరిణామం చెందుతూ జ్ఞానాన్ని సమృద్ధపరచుకుంటూ రావడానికి ఈ ఆత్మ 'దేహం' (Physical body)ను తీసుకుంటుంది. ఈ ఆత్మ దేహం లోపలా మరి వెలుపలా విస్తరించి వుంటుంది. భౌతిక దేహంలో ఒక బిందువు (a point) వద్ద ఈ ఆత్మ కేంద్రీకరింపబడి వుంటుంది అని నిర్ధారించడానికి వీలులేదు. ఉల్లిపాయ (onion) లో జీవరసాయనిక పదార్థం మొత్తమూ ఆవరించిన మాదిరిగా దేహంలోపలా మరి వెలుపలా ఈ ఆత్మ విస్తరించి వుంటుంది.

**చైతన్యశక్తి (consciousness) యొక్క మూల స్వరూపమే ఈ ఆత్మ!** ధ్యానం ద్వారా మాత్రమే ఈ ఆత్మ కొంచెం కొంచెంగా మెల్లమెల్లగా సాక్షాత్కరించబడుతుంది.

* * *

మీలోని దైవత్వం (God Stuff) పరమ శాశ్వతమైనది. అహంకారం (ego) + త్రీ డైమన్షనల్ ఇంటెలిజెన్స్ (three dimensional intelligence) అనే మేఘములు (clouds) ఆ దైవత్వాన్ని (బ్రహ్మపదార్థాన్ని) క్రమ్ముకొని

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Anduke+Neevu+Yogivi+Kaa](http://kinige.com/book/Anduke+Neevu+Yogivi+Kaa)**

* * *